సాక్షి

మీ నాన్నకు ఇతరులు సాధించిన స్పోర్ట్స్ రికార్డులు మాత్రమే తెలిసేవి.
మీరు పేజీ తిప్పితే చాలు, లోతైన విశ్లేషణలు.



# స్పందించిన తెలుగు హృదయాలు

షికాగో: దేశం కాని దేశంలో.. అదీ మాతృభూమికి ఎన్నో మైళ్ల దూరంలో..మృత్యువు కాటేసిన తెలుగు బిడ్డలను వారి మాతృమూర్తులు చివరి సారిగా చూసుకునేందుకు, షికాగో తెలుగు అసోసియేషన్ నార్త్ అమెరికన్ తెలుగు సొసైటీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మృత దేహాల తరలింపునకు అవసరమైన సహాయం కోసం అభ్యర్థించిన కొద్ది గంటల్లోనే దాతలు స్పందించి ఆదుకున్న తీరు అభినందనీయం. ఓ మంచి పని చేయడానికి తెలుగువారు ఎప్పుడూ ముందుంటారని వ ఎనవాళ్లు మరోసారి నిరూపించారు.

అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో రోడ్డు ప్రమాదంలో మరణించిన తెలుగు విద్యార్థుల మృతదేహాలను వారివారి స్వస్థలలాకు పంపించేందుకు అవసరమయ్యే దాదాపు 30 లక్షల రూపాయలను విరాళాలను సేకరించడానికి షికాగో తెలుగు అసోసియేషన్ (సీటీఏ) ప్రకటన రూపంలో సహాయాన్ని అర్థించింది.

షికాగో తెలుగు అసోసియేషన్ ఇచ్చిన ప్రకటనకు స్పందించిన తెలుగువారు తమ దాతృత్వాన్ని ప్రదర్శించి 25 వేల డాలర్లను ఒక్కరోజులోనే అందజేసారు. సేకరించిన మొత్తంలో 11 వేల డాలర్లను సీటీఏ సమకూర్చగా, మరో 10 వేల డాలర్లను నార్త్ అమెరికా తెలుగు సొసైటీ అందించింది.

న్యూయార్క్, షికాగోలో ఉన్న స్థానిక సంస్థలతో సంప్రదిస్తూ ఎన్ఏటీఎస్ విరాళాల సేకరణ ప్రయత్నాలు కొనసాగిస్తోంది. త్వరగా స్పందించి, సహాయాన్ని అందించిన నార్త్ అమెరికన్ తెలుగు సొసైటీ(ఎన్ఏటీఎస్)కి సీటీఏ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. తెలుగు కమ్యూనిటీల నుండి అనూహ్య స్పందన వచ్చిందని, వారితో తాము సంప్రదింపులు జరిపి, మృతదేహాలను సాధ్యమైనంత త్వరలో స్వస్థలాలకు పంపించనున్నామని, అందుకు అవసరమైన కార్యక్రమాలను పూర్తి చేయడానికి షికాగోలోని భారత కాన్సులేట్ అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు సీటీఏ ప్రతినిధుల తెలిపారు. షికాగో కాన్సులేట్‌లో లాంఛనాలను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి సీటీఏతో కలిసి సెయింట్ లూయిస్ ప్రతినిధి సురేష్ పాతూరి కృషి చేస్తున్నారు.

షికాగో తెలుగు అసోసియేషన్ ఆవిర్భవించి నెలరోజులే అయినప్పటికీ, తాము ఇచ్చిన పిలుపుకు వచ్చిన స్పందన అనూహ్యమన్నారు. విషాదంలో మునిగిన కుటుంబాలకు తమ తరపున సహాయం అందించడానికి ముందుకొచ్చి, మమల్ని ఉత్సాహపరిచిన దాతలకు ఎంతో రుణపడి వుంటామని